# "జరిగిన కథ"

వేదుల సీత



పెళ్లి పందిరి ఎంతో సందడిగా. అందంగా వుంది. రంగు రంగుల కాగితం పూలతో, చిగురాకు మామిడి తోరణాలతో, విద్యుద్దీపాల వింత కాంతిలో వెలిగిపోతోంది. పెళ్ళికి వచ్చిన స్త్రీ పురుషులు. పెత్తనమంతా వారే వహిస్తున్నట్లు హడావిడిగా తిరుగుతున్నారు. పట్టుచీరల రెప రెపలు, పడుచుపిల్లల పకపకలు, టైటు ఫాంట్ల అవస్థలు ఆ పందిరికి మరింత శోభనిచ్చాయి. అందరినీ మించి, సన్నాయి సాహెబు హడావిడి. 'బంగారుబొమ్మ రావేమే' అంటూ పాడించేపాటరా అన్నట్లు పదే పదే ఆ పాట ఆలాపిస్తున్నారు. 'మైకు'లో పురోహితులమంత్రాలు సంపూర్ణపాటలా దంచేస్తున్నారు. అలవాటైన మంత్రాలేమో, వారి గొంతులలో తొందర ప్రతిధ్వనిస్తోంది. సూత్ర ధారణ వేళవుతున్నది. భజంత్రీలు వాయిందండో యని అనడమే తడవుగా అందుకున్నారు బ్యాండు మేళం. ఏమి పాడుతున్నారో వాళ్ళకే తెలియకుండా వాయిస్తున్నారు. పెళ్ళి సందడి అంటే అదే కాబోలు ననిపిస్తున్నది. సూత్రాలు తీసుకురండోయి పురోహితులు గోచిలు సవరించుకుంటూ అన్నారు అందరిలోకి పెద్ద ముత్తైదువ లోపలికి వెళ్ళింది వెళ్ళినామె రాకుండానే పురోహితుడు మంత్రం అందుకున్నాడు : మాంగల్యం తంతునానేన మమజీవన హేతునః అక పెళ్ళివారి పక్క పెద్దమనిషి లేచి నుంచున్నాడు వుగ్రుడిలా. ఏమిటండీ మాంగల్యం లేకుండానే మంత్రం చదివేస్తున్నారు కొంచెం సేపటికి పెళ్ళి పందిరిలో గుసగుసలు ప్రారంభమయ్యాయి. బాజా భజంత్రీలు ఆగి పోయాయి. అందరి ముఖాలలోను ఆందోళన ప్రస్ఫుటమైనది. ముహూర్తం దాటిపోతోంది. పురోహితుల కేకలు. పెళ్ళికొడుకు తరఫువాడువచ్చి పురోహితుడి చెవిలో గొణిగాడు. సూత్రాలు దాచి పెట్టె రైలులో మరచిపోయారుటండీ. పెళ్ళికూతురు నీలు చెవిలో నెమ్మదిగా వినవచ్చాయి ఆ పెద్దమనిషి మాటలు. దెబ్బతిన్న లేడిలా తలెత్తి పక్కకు చూసింది నీలు. పెళ్ళికొడుకు మోహనరావు తనకి పట్టనట్టే ఏటో చూస్తున్నాడు. ముఖ్యావసరమైన మంగళసూత్రాలు మరచిపోవడమా. నీలూ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆమెకిదొక దుశ్శకునంలా అనిపించింది. కన్నీళ్ళు బయటకు పొంగకుండా బల వంతాన అదిమిపట్టి తలవంచుకుంది.

కొంతసేపు తర్జన భర్జనలనంతరం. తిరిగి పెళ్ళి పందిరిలో జీవకళ వచ్చింది. చేతిలో పసుపు కొమ్ముతో, పెళ్ళికొడుకు లేచి నిలబడ్డాడు. నీలూ హృదయం కొట్టుమిట్టాడింది. పసుపుకొమ్ము తన గొంతుపిసికే కోరలలా, పసుపుత్రాడు పురిత్రాడులా తోచింది. అనుకున్న ముహూర్తానికి పెళ్ళి జరిగి పోయిందని అంతా మనసులో సంతృప్తిపడ్డారు. అసలైన ఆభరణమే నీలు మెళ్ళో లేకపోయింది గాని, తదితర వస్తువులు చాలా పెట్టేరు. అత్తారు, పుట్టింటివారు. నల్లపూసలు, మట్టెలు లేకుండానే నాగవల్లి తంతు జరిగిపోయింది. సాయంత్రానికి వచ్చిన చుట్టాలలో చాలమంది వెళ్ళిపోయారు ముఖ్యమైనవారుతప్ప. ముఖ్యమైన వాళ్ళేనా [illegible] పెగరవారుకాదు. మోహన రావుకి తల్లిదండ్రులు, తోడబుట్టినవాళ్ళు ఎవరూ లేరు. ఆఫీసరుకనక అతని హోదాకితగ్గట్టు స్నేహితులు వచ్చారు. నీలూకి తల్లిదండ్రులు లేరుగాని యిద్దరు అన్నలు, వదినలు వున్నారు. తల్లిలేనిపిల్ల, సుఖపడుతుందని పదివేలు కట్నమిచ్చి యీ సంబంధం ఖాయపరిచారు.

శోభనంగది ఎంతో అందంగా అలంకరించారు. మోహనరావు సిగరెట్టుమీద సిగరెట్టు కాలుస్తూ మల్లెలతో అలంకరించిన పందిరి మంచంమీద కూర్చున్నాడు. తలుపుదగ్గర ఆడవాళ్ళ గుసగుసలు, నవ్వులు వినబడుతున్నాయి. పకపకలు, వేళాకోళాలు అవాక, నిండుగా అలంకరించిన నీలుని గదిలోకి తోసి, తలుపుగొళ్ళెం పెట్టారు. నీలు తలుపుదగ్గర

తెలియాలి ఆ రాత్రి.

శుభోదయం ఐనది. అందరికీ నూతన శోభ తెచ్చింది. బాలభానుని వాడికిరణాలతో కనులు తెరిచింది ధరిత్రిమాత. కాని నీలు హృదయం మందార మొగ్గలా ముడుచుకునేవుంది. కనులముందు అంధకారబంధురమైన చీకటిరాజ్యం చేస్తోంది తలచుట్టూ తోకగల్లా నవుస్తాలు. నిస్సత్తువ, నిర్వేదం, నిరాశ, నిస్పృహ అన్నీ ఆమెను చుట్టుముట్టాయి ఒక్కుమ్మడిగా.

నీలూనుకొత్తకాపురానికి తీసుకుపోయాడు మోహనరావు. హైదరాబాద్‌లో హిమాయత్‌నగర్‌లో మూడంతస్థుల భవనంలో అతడుంటున్నది. పై రెండు వాటాలు కిరాయికిచ్చి, క్రిందపోర్షను తనకట్టి పెట్టుకున్నారు. ఇల్లంతా దుమ్ము ధూళితో అసహ్యంగావుంది. సిగరెట్టు పీకలు ఖరీదైన బ్రాంది బాటిల్సు. చిందరవందరగా బడేసిన పేకముక్కలు వగైరాలన్నీ తిలకించడంతో నీలు తల గిర్రునతిరిగిపోయింది. ఆక్షణంలో భూమి రెండుగా చీలి తను అధఃపాతాళానికి పోతున్నట్లనిపించింది. పక్కనే ఉన్న సోఫాలో కూలబడింది. ఆయనయొక్క అసల స్వరూపం తెలియక నా జీవితాన్ని నాశనం చేసుకొనేందుకు ఈ నరకంలో పడ్డాను. భగవాన్ నేనంటే నీకెందుకంత కక్ష. నా బంగారు కలలన్నీ భస్మంచేసి, నా 'టాలెంట్'ను నాశనంచేసి, కోమలమైన ఆలోచనలకు ఆలంబనగా వున్న నా అంతరాత్మని అంతరింపజేసి, నవ్వాలని చూస్తున్నావా!' అని ఆమె బాధపడింది.

నీలు వచ్చి నెలరోజులు అయింది. ఆ నెలరోజులలో ఆమె వయసుకు మించిన అనుభవాలు చవి చూసింది. రోజూ పదేసిమంది పురుషుల్ని వెంటబెట్టుకొచ్చేవాడు మోహనరావు. అంతాకలిసి త్రాగి తెల్లవార్లు పేకాటతో కాలం గడిపేవారు. తెల్లవారంగానే ఎవరి దారిన వారు ఎంతో గౌరవనీయులులా తమ తమ ఆఫీసులకు వెళ్ళేవారు. రాత్రికి మళ్ళీ మామూలు భాగవతమే. ఇంట్లో అంత గొడవ జరుగుతున్నా తనను కానట్లు తప్పించుకు తిరిగిగేది నీలు. ఒకరోజు సాయంత్రం నీలు సన్న జాజిపూవులు మాలకడుతూ కూర్చుంది. యింతలో యింటిముందు కారు హారను వినబడితే తలెత్తి చూసింది, అంతే పక్కలో అటంబాంబు ప్రేలినట్లు అదిరిపడింది. ఏమిటి, తను చూస్తున్నది కల కాదుగదా? ఊహూ తన కళ్ళు మోసం చేయలేవనుకొనే సరికి నీలూకి ముచ్చెమటలు పోశాయి. ఈవేళ కాకపోతే కొద్ది రోజులకేనా ఆయన మారుతారనుకుంది ఆయన భార్యగా ఆయన నోటిమీదుగా వినాలని ఆశించింది. కాని యింతదిగజారిపోతారని కలలోకూడా అనుకోలేదు. తన కళ్ళెదురుగానే తన భర్త పరాయి స్త్రీని చెయ్యి పట్టుకుని కారులోంచి దిగుతుంటే చూడాల్సి వస్తుందని. ఓహో. నేను భరించలేను. నిగ నిగ లాడే నల్లటి బూట్లు టకటక లాడించుకుంటూ మోహనరావు. అతనితో వచ్చిన వన్నెల విసికర్ర నీలు ముందునించే వెళ్ళారు. వారి ప్రవర్తనకు, కొయ్యబొమ్మలా గుడ్లప్పగించి చూడసాగింది నీలు.

## పాతఅచ్చులో కొత్తకథ

# ఎద్దు గురుతు

ఎద్దు తప్పిపోయింది, రైతు దాన్ని వెతుక్కుంటూ బయల్దేరాడు. ఒక మర్రి చెట్టుక్రింద తిన్నెమీద మునీశ్వరుడు తపస్సు చేసుకుంటూ కూర్చోటం చూసి ఆగాడు.

'సామీ! నా ఎద్దు తప్పిపోయింది. ఇటు గిన ఎల్లిందేమో సూశారా!' అన్నాడు.

మునీశ్వరుడు ఉలకలేదు పలకలేదు కనీసం కన్నెప్పి చూడలేదు.

'ఒకేల ఈయనగ్గిన సెపుదెవో!' అని తలబోశాడు రైతు.

మళ్ళా అడిగాడు.

మౌనమే సమాధానం

బంగారంలాటి ఎద్దుపోయిన కోపంలో ఉన్న రైతు మునీశ్వరుణ్ణి చెడామడా తిట్టేశాడు.

'అన్వేషణ' ప్రారంభించాడు;

ఎద్దు దొరకలేదు.

సంధ్యవేళ పశువులు ఇళ్ళకుచేరే సమయానికి అలసిపోయి మళ్ళా మర్రిచెట్టు దగ్గరకు వచ్చాడు రైతు.

'మరోపాలి అడిగిసూద్దాం' అనుకుని అడిగాడు మునిని. మునీశ్వరుడు కళ్ళుతెరిచి 'రా నాయనా నీ ఎద్దుని చూపెదను' అని తనవెంట తీసుకువెళ్ళి ఒకచోట ఏపుగా ఉన్న పొలంలో పడి మేస్తున్న ఎద్దును చూపాడు.

రైతు అమాంతం అయన కాళ్ళమీద పడిపోయి రైతుసోదరు లందరికీ ఆయన మహత్యం చెప్పేశాడు,

బుద్ధి ఉన్న ఒక రైతుకి మునీశ్వరుడు ఎద్దును ఎలా కనిపెట్టాడో తెలుసుకోవాలనే బుద్ధి పుట్టింది.

వెళ్ళి అడిగాడు.

మునీశ్వరుడు మునీశ్వరుల్లా నవ్వి 'మరేమీలేదు నాయనా! నేనే ఎద్దునయితే ఎక్కడికి వెళ్ళగలనో క్షణమాలోచించితిని.



పూర్వస్మృతులు నెమరుకు వచ్చినవి. సరాసరి ఎద్దు గడ్డి తినుచోటికి వెళ్ళగలిగి' అన్నాడు.

మరేదో మంత్రం తంత్రం ఉందనుకున్న రైతు డీలాపడిపోయాడు.

'ఎద్దేనన్న మాట ఈన గురుతు. దున్నపోతునైనా పోయిందంటే గురుతట్టలేదన్న మాట' అనుకున్నాడు.

పైగా ఆమెను అనుమానించి, రాక్షసత్వంతో శాసించాలని చూడటం పశువు చేసే పని కాదా? ఎదుటి మనిషిని అహర్నిశలు అనుమానంతో చూసే మీరు ఒక ఐ. ఎ. యస్. ఆఫీసరునని చెప్పుకుంటే కూడా సిగ్గు. సిగ్గంటే ఏమిటో అసలే తెలియని మీరు నన్ను ఎత్తిపొడుస్తున్నారు. నిగ్రహించడాన్ని గమనికనే ఓ నాటకాన్ని యిన్ని రోజులు చూస్తూ వూరుకున్నా. మీలో పరివర్తన కలిగి మానవత్వమున్న మనిషిగా మారకపోతారా యని యెదురు చూశాను, కాని మారడం మాట అటుంచి మరీ మర్కటంలా తయారయ్యారు. నేనంటూ ఒక మనిషిని, యింట్లో వున్నానని ఏనాడేనా గుర్తించారా? అన్ని ఆశలు చంపుకు బ్రతకటానికి, నేనేమీ కామ స్వరూపాన్ని కాదు నాకూ ప్రకృతి సహజమైన కోర్కెలు, ఆశలు, ఆశయాలు ఉన్నాయి బ్రతికినన్నాళ్ళు మీకు దాసీ చాకిరీచేసి, చివరకు సజీవ సమాధి కావలసిన అవసరం నాకు లేదు. నాకు దర్జాగా, హాయిగా బ్రతకగలిగే క్వాలిఫికేషను వుంది." నీలు చెప్పటం ఆపి మరో సారి మోహనరావు వైపు చూసింది. తిరిగి తనే అంది. — "ఏం మోహనరావుగారు మీరు ఊరికి వెళ్ళి వచ్చేసరికి నాలో యింత వాగ్ధాటి యెలా వచ్చిందని విస్మయంగా వుందా? ఎంత అమాయకురాలేనా, యెల్లకాలం ఆకుచాటు పింజెలా అణగి మణగి వుంటుందనుకోడం అవివేకం. స్త్రీ సహనానికి, ఆత్మ నిగ్రహానికి పెట్టింది పేరు. అలాంటి సహన స్వరూపిణిని, మీలాంటి స్వార్థపరులు క్షణక్షణం చెప్పు క్రింద నల్లిని రాసినట్లు రాస్తే, ఆమెలో నిద్రాణమైవున్న శక్తి మేల్కొనక యేం చేస్తుంది.'

ఇంకా ఏదో చెప్పబోతున్న నీలూని మోహనరావు అడ్డువస్తూ "చాలు, యింక నీ లెక్చర్లు ఆపు. నీ పాఠాలు, వుపదేశాలు వినడానికి నేనేమి విద్యార్థినిగాను, నీలాంటి మొండికెత్తినదాన్ని మొగుడు యేం చెయ్యలేడు."

అతడి మాటలకు నీలు అసహ్యంగా చూస్తూ మొగుడు ఎవరికి? నాకు మీరు భర్తయని నే భావంలో మీరామాటన్నారు? ఆదిలోనే హంసపాదమన్నట్లు నా మెడలో పుస్తెలేశాక్కూడా మన యిద్దరిమధ్య శరీర సంబంధం యెలాగాలేదు. కనీసం ఒక స్నేహితురాలియందు కనబరిచే ఆదరాభిమానమేనా నాయందు చూపేరా? మీరంత నిరంకుశత్వంగా నా యందు ప్రవర్తించినా, యిన్ని రోజులు యెలాగో అణగి మణగి యున్నాను. మీరు ఈ రోజు నా హృదయాన్ని పూర్తిగా పగులగొట్టారు. నా శ్రేయస్సుకోరేవాడు నా స్నేహితుడు ఐన ఒక వ్యక్తి నా యింటికి అతిథిగావస్తే ఆదరించి అన్నం పెట్టినందుకు, అతనికీ, నాకు కళంకాన్ని అంటగట్టేరు. మీ నోటినుండి వచ్చిన ఆమాటే నా కళ్ళు తెరిపించింది. మీ 'ప్రిన్సిపుల్'కు భంగకరం కాకుండా అందుకే మురళీ దగ్గరకు వెళ్ళడానికి నిశ్చయించుకున్నా." అని అతనివైపేనా చూడకుండా గదిలోకివెళ్ళి తన బట్టలన్నీ పెట్టెలో సర్దుకుంది నీలు

మోహనరావు ఏమీ అనలేదు. నిజానికి ఆలోచిస్తే నీలుని శాసించే అధికారం అతనికి లేనేలేదు నీలూ రిక్షానుపిలిచి పెట్టెపెట్టి తను ఎక్కికూర్చుంది. ఆ యింట్లో ఆమెకున్న స్థానం చాల తక్కువ మూలాన్నేమో, యిల్లు విడిచి వెళుతున్నామనే సంకోచంగాని, మరో భావంగాని ప్రస్ఫుటంకాలేదు ఆమె ముఖంలో. నాలుగు రోజులు చుట్టపుచూపుకి వచ్చి వెళుతున్నట్లనిపించింది. రిక్షా నాంపల్లి స్టేషను చేరేసరికి వాల్తేరు ఎక్స్‌ప్రెస్ సిద్ధంగావుంది. నీలు గబగబా వాల్తేరుకు టిక్కెట్టు కొనుక్కుని రైలు ఎక్కి తేలికగా ఊపిరి పీల్చుకుంది. వెంటనే చెవులు చిల్లులు పడే యింజను కూతతో రైలు ప్లాటుఫారం వదిలింది. పంజరంలోంచి వదిలేసిన పక్షిలా ఎంతో స్వేచ్ఛ లభించినట్లైనది నీలుకి

రైలు వాల్తేరు ప్లాటుఫారం మీద ఆగింది. నీలూ దిగి నడుస్తుంటే, కూలివాళ్ళ హడావిడి ఎక్కువగావుంది నీలు చేతిలో పెట్టె లాక్కునేందుకు తయారుగా నేనంటే నేనని తండోపతండాలుగా కూలీలు ముందుకు వచ్చారు. వారందరినీ తప్పించుకుని, నీలు పెట్టెతోసహా బయటపడింది.

దగ్గరలోవున్న ఒక టాక్సీలో కూర్చుంది. తను వెళ్ళవలసిన పేటపేరు, యింటినంబరు చెప్పింది. అట్టే శ్రమ లేకుండానే గుమ్మంలో దింపాడు టాక్సీవాడు. యింటి నంబరు మరోసారి చూసి, టాక్సీవాడికి డబ్బులిచ్చి పంపివేసింది నీలూ. తలుపుమీద నెమ్మదిగా శబ్దంచేసి, నిరీక్షిస్తూ నుంచుంది. కాని ఆమె హృదయంలో ఆలోచనలు కడలి కెరటాల వలె తండోపతండాలుగా వస్తున్నాయి.

నీలూ జీవితంలో మరో పుటలా, తలుపులు తెరుచుకున్నాయి. తలుపుతీసిన మురళి, ఎదురుగా వున్న నీలునిచూసి విస్మయంతో మాటలు మరచిన మనిషయ్యాడు క్షణంలో. నీలూకి నవ్వువచ్చింది. అతన్నిచూసి. "అదేమిటి మురళీ? అలా రాతి బొమ్మలా నుంచున్నావు. నేను నీలూని అంది." మురళీ తెప్పరిల్లాడు. "అదిసరే, నీలూ, కాని, నువ్వింత ఆకస్మిక" అతడిమాట పూర్తి చెయ్యకుండానే, నీలూ అడ్డొచ్చి "అన్ని విషయాలు తర్వాత చెబుతాను. ముందు నన్ను యింట్లోకి రానిస్తావా" అంది మురళి నొచ్చుకున్నాడు. 'సారీ. నీలూ, అనుకోకుండా నిన్ను చూడటంతో లోపలకు ఆహ్వానించాలనే ధ్యాసే లేకపోయింది. ప్రయాణ బడలికలోవున్న నీలుని అప్పుడు మురళీ ఏమీ ప్రశ్నించలేదు. రాత్రి పిండారబోసినట్టున్న వెన్నెలలో కూర్చున్నారు. నీలు పెళ్ళై హైద్రాబాదు వెళ్ళిన దగ్గరనుంచి తిరిగి తను హైద్రాబాదు వదిలే వరకు జరిగిన, నగ్నసత్యాలన్నీ కథలా చెప్పింది మురళితో. నీలూ చెప్పిందంతా శ్రద్ధగావిన్నా మురళి "అదిసరే నీలూ, ఒకవేళ, మోహన్‌రావు మారతాడేమో, ఆలోచించే యీ నిర్ణయానికి వచ్చేవా?" అన్నాడు అనుమానంగా.

నీలూ నిశ్చయంగా అంది. "ఇన్ని రోజులు ఆ వ్యక్తియొక్క నడవడి ఆమూలాగ్రంగా పరిశీలించే యీ నిర్ణయానికి వచ్చాను. ఏ ధైర్యంతో యిల్లు విడిచి వచ్చానో అదికూడా విను మురళీ. ఆనాడు నువ్వు కోరి అడిగేవు మూర్ఖత్వంతో నిన్ను నా రోజు. ముందాలోచన లేకపోయింది. జీవితంలో మనిషికి డబ్బే ప్రధానమనుకున్నాను. కాని డబ్బుకంటే అత్యవసరమైన అనేక అవసరాలు ఆడదానికి కావాలని ఆ తర్వాత తెలిసింది. అందుకే నీ హృదయంలో కాస్త చోటిమ్మని అడగటానికి రాను. అర్థించడానికి వచ్చిన అభాగ్యురాలను. మురళీ నీవు అవునన్నా కాదన్నా నా బ్రతుకు నీ మాటమీద ఆధారపడివుంది.

అతడినుండి జవాబురాలేక పోయేసరికి నీలు తిరిగి అంది. "మురళీ ఒక వేళ నా శీలాన్ని గురించి శంకిస్తున్నావా? నీ వలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోకు మోహనరావుకూ నాకూ మధ్య ఎలాంటి సంబంధమూ లేదు. నేను ఇంట్లో కేవలం ఒక కీటకం లామాత్రమే వున్నాను." నీలు కళ్ళలో బిందురూపంలోవచ్చి ముత్యాలవలె మెరుస్తూ కింద రాలాయి.

నీలు ఆవేదన చూస్తూ వుండలేక పోయాడు మురళీ. ఆమెను ఆప్యాయతగా, హృదయానికి హత్తుకుని, సున్నితంగా ఫాలభాగంమీద తన అధరాలు చుంబించాడు. 'ఒద్దు నీలు కన్నీళ్ళు పెట్టకు నీ నిర్మలమైన కళ్ళలో ఎలాంటి కాలుష్యం లేదని నాకు తెలుసు. మల్లెపువ్వు లాంటి నీ మనసులో మాలిన్యానికి తావులేదు, నీమాటలు నా హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను నీలూ.

ఆమె కళ్ళలో కాంతిపుంజాలు వెదజల్లాయి. తల మునకలయ్యే సంతోషంలో ఆమె నోటినుండి మాటలు రావడం లేదు. "మురళీ, నువ్వనేది నిజమేనా?"

"నీకా అనుమానం ఎందుకు నీలూ?" అంటూ మురళీ, నీలుని దగ్గరగా తీసుకుని గుండెలకు బిగ్గరగా హత్తుకుని ఈ వెన్నెల రేడు సాక్షిగా నిన్ను వివాహం చేసుకుంటా సరేనా" అన్నాడు.

మురళీ అన్న చివరి మాట వినడంతో నీలు హృదయం ఏ దివ్యలోకాలలోకో పయనించింది. ప్రియుడి వెచ్చని కౌగిలిలో కరిగిపోతున్న ఆమె శరీరం మల్లెపూల పడవలో తేలిపోతున్నట్లనిపించింది. గగనంనుండి ఆ ప్రేయసీ ప్రియుల తన్మయత్వాన్ని తిలకించిన చంద్రుడికి, తార స్మృతిపథంలో మెదలేసరికి, తన డ్యూటీ మరచి, తార కోసం పరుగెట్టాడు చంద్రుడు.